**Publication / Language: Andhra Voice / Telegu**

**Headline: RiddiSiddhi SPOT trading in city**

**Edition: Vishakhapatnam**

**Date: 20th October, 2010**

**Coverage**

# విశాఖలో రిద్ధిసిద్ధి స్పాట్‌ట్రేడింగ్

విశాఖపట్నం, అక్టోబర్19 (వాయిస్‌టుడే): ముంబైకు చెందిన రిద్ధిసిద్ధి బులియన్స్ లిమిటెడ్ తన 16వ శాఖను, స్పాట్‌ట్రేడింగ్‌ను విశాఖలో ప్రారంభిం చింది. ఈ కేంద్రం ఏర్పా టు సందర్భంగా నగరంలోని స్పాట్ వినియో గదారులకు 'గోల్డ్ విఎస్ పిటిప్లస్2' పేరుతో సరికొత్త కాంట్రాక్టును ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా ఇప్ప టికే రిద్ధిసిద్ధికి ముంబై, అహ్మాదాబాద్, బెంగుళూరు, చెన్నై, కోయం బత్తూరు, ఎర్నాకుళం, హైదరాబాద్, ఇండోర్, పూనే, రాజ్‌కోట్, సూరత్, త్రిసూర్, త్రివేంద్రం, విజయవాడ, కోల్‌కతా లో ఈ సంస్థకు ఆన్‌లైన్ ట్రేడింగ్ శాఖ లున్నాయి. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వీరాజ్ మాట్లా డుతూ తమ శాఖలకు అన్ని చోట్ల విశేష ఆదరణ లభిస్తోందని, విశాఖ లో కూడా ఈ అవకాశాన్ని నగరవాసులు సద్వినియో గపర్చు కోవాలన్నారు. దేశంలో మొత్తం 25 నగరాలలో తమ సంస్థశాఖలు విస్తరింపచే యాలన్న లక్ష్యంగా ఉన్నామన్నారు. తమ హైదరాబాద్, విజయవాడ శాఖలు నవంబర్ 2009 నుంచి అక్టోబర్ 2010 వరకూ తమ సంస్థ 24,775కిలోల బంగారం ట్రేడింగ్ చేసిందని పృధ్వీరాజ్ వివరించారు.